శ్రీరస్తు శ్రీమద్రామాయణే వాల్మీకీ యే శుభమస్తు

శ్రీ గాయత్రీ రామాయణమ్

- భావార్ధముతో -



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్



Kiron Type Institute

శ్రీమద్రామయణే వాల్మీకీ యే

శ్రీ గాయత్రీ రామాయణమ్ - భావార్థముతో.

శ్రీమద్రామయణే వాల్మీకి యే శ్రీ గాయత్రీ రామాయణం

" ఓ భూర్భువస్సువః ఓం తత్సవితుర్వరేణ్యమ్।
భర్గోదేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్॥"

వాల్మీకి రామాయణంలో 24,000 శ్లోకములు గలవు. అందు వాల్మీకి మహర్షి గాయత్రీ మంత్రములోని 24 బీజాక్షరములను నిక్షిప్తం చేసారు.

ఆ బీజాక్షరములతో కూడిన 24 శ్లోకములనే గాయత్రీ రామాయణం అందురు.

రామాయణాన్ని పూర్తిగా పారాయణ చేసినందువల్ల ఏ ఫలితం లభిస్తుందో, ఆ ఫలితం గాయత్రీ రామాయణాన్ని ప్రతిరోజు పారాయణ చేసినందువల్ల లభిస్తుందంటారు.

– – –

01. ఓం తపః స్వాధ్యాయనిరతం తపస్వీ వాగ్విదాం వరమ్।
నారదం పరిపప్రచ్ఛ వాల్మీకిర్మునిపుంగవమ్॥

తపశ్శీలుడును, వేదాధ్యాయనిరతుడును, వాక్చాతురులలో అగ్రేసరుడును, మునిశేఖరుడును ఐన నారదుని, గొప్ప తపస్వియైన వాల్మీకిమహర్షి జిజ్ఞాసతో ఇట్లు ప్రశించెను.

– – – – – –

02. స హత్వా రాక్షసాన్ సర్వాన్ యజ్ఞఘ్నాన్ రఘునందనః।
ఋషిభిః పూజితసమ్యక్ యథేంద్రో విజయే పురా॥

ఆ రఘునందనుడు యజ్ఞమునకు విఘ్నములనొనరించు రాక్షసులనందరిని హతమార్చెను. పూర్వము రాక్షసులను జయించిన ఇంద్రుని వలె శ్రీరాముడు మునీశ్వరులచే పూజల నందుకొనెను.

– – – – – –

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

03. విశ్వామిత్రస్య ధర్మాత్మా శ్రుత్వా జనకభాషితమ్।
వత్స రామ ధనుః పశ్య ఇతి రాఘవమబ్రవీత్॥

ధర్మాత్ముడైన విశ్వామిత్రుడు జనకుని మాటలను విని 'నాయనా! రామా! ఈ ధనస్సును చూడుము' అని రఘువరునితో అనెను.

\- - - - - -

04. తుష్టావాస్య తదా వంశం ప్రవిశ్య స విశాంపతేః।
శయనీయం నరేంద్రస్య తదాసాద్య వ్యతిష్ఠత॥

పిమ్మట సుమంత్రుడు దశరథునియొక్క వంశావళిని కీర్తించెను. క్రమముగా దశరథుని శయనమందిరమునకు జేరి అచట నిలచెను.

\- - - - - -

05. వనవాసం హి సంఖ్యాయ వాసాంస్యాభరణాని చ।
భర్తారమనుగచ్ఛంత్యై సీతాయై శ్వశురో దదౌ॥

భర్తను అనుసరించి వనములకు వెళ్ళుచున్న సీతాదేవి కొరకు దశరథ మహారాజు పదునాలుగు సంవత్సరముల వరకు సరిపోవునట్లుగా తగినన్ని వస్త్రములను, ఆభరణములను ఇచ్చి యుండెను. వాటిని సుమంత్రుడు రథముపై చేర్చెను.

\- - - - - -

06. రాజా సత్యం చ ధర్మశ్చ రాజా కులవతాం కులమ్।
రాజా మాతా పితా చైవ రాజా హితకరో నృణామ్॥

సత్యధర్మములకు రాజే మూలస్తంభము. అతడే కులాచారములను (జాతి ధర్మములను) చక్కగా ప్రవర్తిల్ల చేయువాడు. ప్రజలకు తల్లి దండ్రులవలె సర్వ హితములను గూర్చువాడు ప్రభువే.

\- - - - - -

07. నిరీక్ష్య స ముహూర్తం తు దదర్శ భరతో గురుం।
ఉటజే రామమాసీనం జటావల్కలధారిణం॥

అంతట భరతుడు ఒక క్షణకాలముపాటు పర్ణశాలను పరికించి చూచి, అచట పూజ్యుడును జటామండలధారియగు శ్రీరాముడు ఆశీనుడై యుండగా దర్శించెను.

\- - - - - -

08. యది బుద్ధిః కృతా ద్రష్టుమగస్త్యం తం మహామునిం।
అద్యైవ గమనే బుద్ధిం రోచయస్వ మహాయశః॥

"మిక్కిలి ప్రశస్తిగన్న ఓ శ్రీరామా! ఆ అగస్త్య మహామునిని దర్శించుటకు కుతూహల పడుచున్నచో మీరు నేడే వెళ్ళుటకు సిద్ధపడుడు" అని సుతీక్ష్ణ మహాముని వచించెను.

\- - - - - -

09. భరత స్యార్యపుత్రస్య శ్వశ్రూణాం మమ చ ప్రభో।
మృగరూపమిదం వ్యక్తం విస్మయం జనయిష్యతి॥

మాయలేడి సౌందర్యమునకు ఆకర్షితురాలైన సీతాదేవి శ్రీరామునితో ఇట్లనెను. " మీకును, భరతునకును, నాకును, నా అత్తగార్లకును అద్భుతమైన ఈ మృగ సౌందర్యము ఆశ్చర్యమును గలిగించును."

\- - - - - -

10. గచ్ఛ శీఘ్రమితో రామ సుగ్రీవం తం మహాబలం।
వయస్యం తం కురు క్షిప్రం ఇతో గత్వాద్య రాఘవ॥

కబంధుడు శ్రీరామునితో ఇట్లు పల్కెను. " ఓ రామా! వేంటనే ఇక్కడినుండి బయలుదేరుము. మహాపరాక్రమశాలియైన ఆ సుగ్రీవుని నేడే కలిసికొని, అగ్నిసాక్షిగా ఆయనతో మైత్రిని నెఱపుము "

\- - - - - -

11. దేశకాలౌ ప్రతీక్షస్వ క్షమమాణః ప్రియాప్రియే।
సుఖదుఃఖసహః కాలే సుగ్రీవవశగో భవ॥

"నాయనా! నా మరణానంతరము మీ పినతండ్రియగు సుగ్రీవుడు చెప్పినట్లు నడచుకొనుము. దేశకాల పరస్థితులను అనుసరించి నడచుకొనుము. సుఖ దుఃఖములను సమానముగా భావించుము. (వాలి అంగదునితో పల్కిన పల్కులు).

- - - - - - -

12. వంద్యాస్తేతు తపసిద్ధాః తపసా వీతకల్మషాః।
ప్రష్టవ్యా చాపి సీతయాః ప్రవృత్తిం వినయాన్వితైః॥

అక్కడ సిద్ధులు, వైఖానసులు, వాలఖిల్యులు మొదలగు మహాత్ములు తపస్సిద్ధినంది పునీతులైరి. ఆ మహానుభావులకు వినయపూర్వకముగా నమస్కరించి, సీతామాత యొక్క జాడను గూర్చి అర్థింపగలరు. (సుగ్రీవుడు సీతాన్వేషణ నిమిత్తం వానరవీరులకు దిశా విశేషములు వివరించుట).

- - - - - - -

13. స నిర్జిత్య పురీం శ్రేష్ఠాం లంకాం తాం కామరూపిణీం।
విక్రమేణ మహాతేజా హనుమాన్ మారుతాత్మజః॥

మహా తేజశ్శాలియు, కపివరుడు ఐన ఆ హనుమంతుడు కామరూపిణియు, ఉత్తమురాలును అగు ఆ లంకాపురాది దేవతను తన పరాక్రమము చేత జయించెను.

- - - - - - -

14. ధన్యా దేవాస్స గంధర్వాః సిద్ధాశ్చ పరమర్షయః।
మమ పశ్యంతి యే నాథం రామం రాజీవలోచనం॥

ఇప్పుడు దేవలోకమున నున్న దేవతలు, గంధర్వులు, సిద్ధులు, మహర్షులు మున్నగు వారందరును రాజీవలోచనుడైన నా రామచంద్ర ప్రభువును దర్శించి, ధన్యులయ్యెదరు. (సీత దైన్యముతో విలపించుట)

- - - - - - -

15. మంగళాభిముఖీ తస్య సా తదాసీన్మహాకపేః।
ఉపతస్థే విశాలాక్షి ప్రయతా హవ్యవాహనం॥

విశాలాక్షియు, సాధ్వియు ఐన సీతాదేవి హనుమంతుని క్షేమమును (శుభములను) గోరుచు అగ్నిదేవునకు ఇట్లు విన్నవించెను.

\- - - - - -

16. హితం మహార్థం మృదుహేతుసంహితం
వ్యతీత కాలాయతి సంప్రతిక్షమం।
నిశమ్య తద్వాక్యముపస్థితజ్వరః
ప్రసంగవాన్ ఉత్తరమేతతబ్రవీత్॥

భూత భవిష్యద్వర్తమాన కాలముల యందును, ధర్మబద్ధమగు రీతిగా హితమును గూర్చినవియు, మిక్కిలి ప్రయోజనకరములు ఐన పలుకులను విభీషణుడు మృదువుగా, యుక్తియుక్తముగా పలుకగా రావణుడు క్రోధవశుడై ఈ విధముగా వచించెను.

\- - - - - -

17. ధర్మాత్మా రక్షసాం శ్రేష్ఠః సంప్రాప్తోయం విభీషణః।
లంకైశ్వర్యం ధ్రువం శ్రీమానయం ప్రాప్నోత్యకంటకం॥

ధర్మాత్ముడు, రాక్షసులలో ఉత్తముడు ఐన విభీషణుడు నన్ను శరణు జొచ్చియున్నాడు. సద్గుణవంతుడైన అతడు లంకా రాజ్యమును, సకల సంపదలను నిరాటంకముగా పొందగలడు. ఇది ముమ్మాటికి తథ్యము.

\- - - - - -

18. యో వజ్రపాతాశనిసన్నిపాతాత్
న చక్షుభే నాపి చచాల రాజా।

స రామబాణాభిహతో భృశార్తః
చచాల చాపం చ ముమోచ వీరః॥

వజ్రాయుధ ప్రహారములు, పిడుగుపాటులు మొదలగు ఉపద్రవములు ఎన్ని వచ్చి మీదబడినప్పటికిని ఆర్తిని పొందని, ఏమాత్రము చలింపని మహావీరుడగు రావణుడు శ్రీరాముని బాణదాటికి తట్టుకొనలేక మిగుల ఆర్తుడై కంపించి పోయేను. అతని ధనస్సు చేతిలోనుండి జారిపోయెను.

\- - - - - -

19. యస్య విక్రమమాసాద్య రాక్షసా నిధనం గతాః।
తం మన్యే రాఘవం వీరం నారాయణమనామయం॥

రాముని నిరుపమాన పరాక్రమము కారణముగా పెక్కుమంది రాక్షసులు మృత్యువుపాలైరి. “ ఆ రఘువీరుడు నిజముగా శ్రీమన్నారాయణుడే అని తలంతును” అని రావణుడు అనెను.

\- - - - - -

20. న తే దదృశిరే రామం దహంతమరివాహినీం।
మోహితాః పరమాస్త్రేణ గాంధర్వేణ మహాత్మనా॥

మహాపరాక్రమశాలియగు శ్రీరాముడు ప్రయోగించిన దివ్యమైన గాంధర్వాస్త్ర ప్రభావమునకు రాక్షస యోధులెల్లరును సమ్మోహితులైరి.

\- - - - - -

21. ప్రణమ్య దేవతాభ్యశ్చ బ్రాహ్మణేభ్యశ్చ మైథిలీ।
బద్ధాంజలిపుటా చేదమువాచాగ్ని సమీపతః॥

అనంతరము సీతాదేవి చేతులు జోడించి ప్రణమిల్లి, ఇంకనూ అగ్ని సమీపమునకు చేరి ఇట్లు పలికెను.

\- - - - - -

22. చలనాత్పర్వతేంద్రస్య గణా దేవాశ్చ కంపితాః।
చచాల పార్వతీ చాపి తదాశ్లిష్టా మహేశ్వరం॥

అప్పుడు కైలాస పర్వతము కంపించసాగెను. పార్వతీదేవి చలించి పరమేశ్వరుని కౌగలించు కొనెను.

- - - - - -

23. దారాః పుత్రాః పురం రాష్ట్రం భోగాచ్ఛాదన భాజనం।
సర్వమేవావిభక్తం నో భవిష్యతి హరీశ్వరః॥

" వానరప్రభూ! ఇంక నా భార్యాపుత్రులు నీకును వాత్సల్యపాత్రులు. లంకా నగరము, రాజ్యము, భోగభాగ్యములు, వస్త్రాభరణములు మున్నగు వాటిపై మన యిద్దరికిని సమానమైన అధికారము కలదు " అని రావణుడు వాలితో పల్కెను.

- - - - - -

24. యామేవ రాత్రిం శత్రుఘ్నః పర్ణశాలాం సమావిశత్।
తామేవ రాత్రిం సీతాపి ప్రసూతా దారద్వయం॥

శత్రుఘ్నుడు పర్ణశాలయందు గడిపిన ఆ రాత్రియందే సీతాదేవికి ఇద్దరు కుమారులు (కవలలు) కలిగిరి.

- - - - - -

25. ఇదం రామాయణం కృత్స్నం గాయత్రీ బీజసంయుతం।
త్రిసంధ్యం యః పఠేన్నిత్యం సర్వపాపైః ప్రముచ్యతే॥

ఇతి గాయత్రీ రామాయణం సంపూర్ణం



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)